# కథావేదిక

మంచి కథల్ని మళ్ళీ మళ్ళీ చదువుకోవడం కోసం కథలన్నింటినీ ఒకే గుత్తిగా అందిస్తున్నాం

# కనువిప్పు

- కె.రాజేశ్వరి


కిశోర్ బాత్రూంలో జారిపడ్డాడు. కాలు ఫ్రాక్చర్ అయిందని కోడలు ఫోన్ చేస్తే కాలేజీ బాధ్యతలు వెంకట్రావుగారికి అప్పగించి హడావుడిగా హైదరాబాద్ బయల్దేరాను నేనూ, మా ఆవిడ.

ఒక్కగానొక్క కొడుకు ఎంసిఏ చదివి సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌గా నెలకి ముప్ఫైవేలు సంపాదిస్తున్నాడు.

"మనకెందుకురా ఉద్యోగాలు, ఉన్న కాలేజీ చూసుకుంటూ మా కళ్లముందు ఉండక'' అంటే వినిపించుకోకుండా ఉద్యోగం... ఉద్యోగం అంటూ వచ్చి హైదరాబాద్‌లో సెటిలయ్యాడు.

ఒక్కగానొక్క కొడుకు... పెళ్లయి చాలా సంవత్సరాల తరువాత పుట్టిన బిడ్డ. వాడికేదైనా జరిగితే తట్టుకోలేం మేము. ఇంటికి వెళ్లగానే కాలికి కట్టుతో మంచంలో పడివున్న కిశోర్‌ని చూస్తుంటే దుఃఖం ఆగలేదు. ఎప్పుడూ నవ్వుతూ అందరితో సరదాగా వుండే కిశోర్‌ని అలా చూడగానే వాడి కాలు పూర్తిగా తగ్గి మామూలుగా నడిచేవరకూ అక్కడే ఉండిపోవాలని నిర్ణయించుకున్నాను. వెంటనే వెంకట్రావుగారికి విషయం చెప్పి కాలేజీ వ్యవహారాలవీ జాగ్రత్తగా చూస్తుండమని హెచ్చరించాను.

మావాడ్ని లేపి కూర్చోబెట్టడం, నెమ్మదిగా



## తెలుసు

"మా ఆఫీసులో పని ఎలా జరుగుతుందంటే..."

"చెప్పొదండీ"

"ఎందుకు?"

"మీ ఆఫీసులో నత్తా, తాబేలు బొమ్మలు చూసినప్పుడే నాకు మీ ఆఫీసులో పని ఎలా జరుగుతుందో తెల్సిపోయింది సార్!"

## అనుమానం

"ఏమండీ! ఎదురింట్లో వుండే మోహనరావు వీధిలో వుండే అందరివైపు అనుమానంగా చూస్తున్నాడట. ఇంతకూ ఆయన అలా ఎందుకు చూస్తున్నారు?"

"అతడు సిబిఐ ఆఫీసర్‌గా పని చేస్తున్నాడు."

## ఆఫర్

"అరటి పళ్ళు డజన్ ఎంత?"

"ఇరవై రూపాయలు సార్"

"రేటు ఎక్కువగా వుంది ఎందుకు?"


"డజన్ అరటిపండ్లు కొంటే మరో డజన్ అరటిపళ్ళు ఫ్రీగా ఇస్తున్నాను."

## ఇన్‌స్టాల్‌మెంట్

"అప్పారావు! మీ సీలింగ్ ఫ్యాన్‌కి ఒకే రెక్క వుంది. మిగిలిన రెండు రెక్కలు ఎక్కడున్నాయి?"

"ఈ ఫ్యాన్‌ను ఇన్‌స్టాల్‌మెంట్‌లో కొన్నాను. మొదటి ఇన్‌స్టాల్‌మెంట్‌లో ఒక రెక్క మాత్రమే వచ్చింది. మిగతా రెండు రెక్కలు మిగిలిన ఇన్‌స్టాల్‌మెంట్స్‌లో వస్తాయి."

**-షేక్ అస్లాం షరీఫ్** (శాంతినగర్)




బాత్రూంకి నడిపించి తీసుకెళ్లడం, దగ్గరుండి కాలు తడవకుండా స్నానం చేయించడం, బట్టలు మార్చుకోవడంలో సాయం చేయడం... ఇలాంటి పన్నీ దగ్గరుండి చూసుకుంటున్నాను.

ఆ రోజు ఆదివారం. లేచిన దగ్గర్నుండీ ఆవకుండా ఒకటే కబుర్లు చెబుతూ, ఆటలాడి నానా అల్లరి చేస్తున్న నా ముద్దుల మనవడు కిరణ్‌ని చూసి "ఒరే నానీ! తాతగారు వాళ్ళు ఎక్కడికీ వెళ్లరుగానీ ఇక ఆటలాపి కాసేపు చదువుకో" అంటూ కోప్పడ్డాడు కిశోర్. బుద్ధిగా పుస్తకాలు ముందేసుకుని కాసేపు కాపీ రైటింగ్ రాసాడు. తరువాత లేచి వచ్చి "డాడీ! నాకీ ప్రాబ్లం అర్థం కావడంలేదు" అంటూ మాథ్స్ టెస్ట్ బుక్, నోట్స్ తీసుకువచ్చాడు.

"ఒరే నానీ! డాడీని రెస్టు తీసుకోనీ. ఇటురా. నీకు అర్థం కానిదేదో నేను చెప్తాను" అంటూ వాడ్ని పిలిచాను. థర్డ్ క్లాస్ చదువుతున్న కిరణ్‌ని పక్కన కూర్చోబెట్టుకుని వాడు అడిగిన ప్రాబ్లం చెప్పి యధాలాపంగా వాడి మాథ్స్ నోట్స్ చూసాను. అన్నీ తప్పులే.

"ఏంట్రా నానీ! ఈ మాథ్స్ చేయడం? ఇలాగైతే అసలు పాసవుతావా? నోట్సు నిండా ఇన్ని తప్పులుంటే మీ సార్ కరెక్ట్ చేయరా ఏం?"

"మాసార్ బోర్డు మీద రాసినవే మేము నోట్స్‌లో ఎక్కించుకుంటాం. అందుకని కరెక్ట్ చేయలేదు"

"అదేంట్రా కిషోర్! పిల్లాడి చదువు గురించి పట్టించుకోవడం లేదా ఏమిటి..? ఇలా ఐతే ఎలా...?"

"ఈమధ్య నేను బిజీగా ఉండడంతో వాడి హోంవర్కులవీ మీ కోడలే చూసుకుంటుంది నాన్నగారు" అన్నాడు కిషోర్.

"లాస్టియర్ వరకూ బాగానే చెప్పారు. ఈ సంవత్సరమే ఇంగ్లీషు, మ్యాథ్స్ అన్ని తప్పులు రాస్తున్నాడు. అప్పటికి నాకు తీరిక దొరికినప్పుడల్లా కరెక్ట్ చేసి చెబుతున్నాను. ఆ రెండు సబ్జెక్టులు ఎందుకలా చేస్తున్నాడో అర్థం కావడం లేదు" అంది మా కోడలు.

"నేను మా సార్ చెప్పినట్లే రాస్తున్నాను తాతయ్యా. నా నోట్సులో నేనేదో తప్పులు రాసుకొస్తున్నానని రోజూ నన్ను తిడుతుంది. నా నోట్సులే కాదు. మా క్లాస్‌లో అందరి నోట్సుల్లోనూ ఇలాగే ఉంటుంది. కావాలంటే రేపు మా ఫ్రెండ్ నోట్స్ తెస్తాను. చూడండి..." రోషంగా అన్నాడు నాని.

"ఇంగ్లీష్‌కి, మాథ్స్‌కి ఎవరొస్తార్రా నానీ...?"

"రెండింటికి ఒక్కసారే. రామకృష్ణ సార్ అని.. ఆయనే రెండు క్లాసులకి చెప్తారు"

"ఇంకేం. ఆయనగారిలో ఉన్న టాలెంట్ ఇదంతా. మనవాడి తప్పేంకాదు. అసలు.. వేలకి వేలు ఫీజులు తీసుకుంటూ కూడా చిన్న క్లాసులకే పాఠాలు సరిగా చెప్పడం చేతకాని మాస్టార్లని ఎందుకు తీసుకుంటారో ఏమో అసలిలాంటి వాళ్లకి డిగ్రీలు ఎలా వస్తున్నాయో, ఉద్యోగాలు ఎలా ఇస్తున్నారో అర్థం కాదు" అంటూ కాసేపు నేటి విద్యావ్యవస్థల మీద కేకలేసి ఆ తర్వాత నా కొడుకు మీద అరిచాను.

"ఏరా కిషోర్! ఈ హైదరాబాద్‌లో ఇంతకంటే మంచి కాన్వెంట్లేలేవా. పోయిపోయి వీడ్ని ఇలాంటి దాన్లో చేర్చావ్...?"

"మన ఇంటికి దగ్గర్లో ఉన్న వాటిలో వీడు చదివేదే మంచి కాన్వెంట్ నాన్నగారూ! బాగా చెప్తారనే పేరుంది"

"అన్ని సబ్జెక్టులు బాగానే చెప్పున్నారు. మాథ్స్, ఇంగ్లీష్‌లోనే అన్ని తప్పులు రాస్తున్నాడు. ఓసారి స్కూల్‌కి వెళ్ళి మాట్లాడి వద్దామనుకుంటూనే ఉన్నాను. కుదరలేదు" అన్నది మా కోడలు.

"పిల్లల చదువు విషయంలో నిర్లక్ష్యం చేస్తే ఎలానమ్మా. ఒరే నానీ! నీతోపాటు నేను కూడా మీ స్కూల్‌కి వస్తాను. విషయమేమిటో తేల్చుకుంటాను. అసలా రామకృష్ణ సార్ ఎవరో, ఆయనగారికి ఉద్యోగమిచ్చిన మీ ప్రిన్సిపాల్ సంగతి వచ్చి చూస్తాను" నేను కూడా ఓ విద్యాసంస్థకి డైరెక్టర్‌ని, ప్రిన్సిపాల్‌నే విషయం మరిచి కోపంగా కేకలేశాను. మర్నాడు నానీని తీసుకుని మావాడి స్కూటర్ మీద స్కూల్‌కి వెళ్లాము. అప్పటికే కొంత మంది పిల్లలు రావడంతో స్కూల్ క్యాంపస్ అంతా గోలగోలగా ఉంది. మా నానీ వాడి ఫ్రెండ్స్‌కి నన్ను చూపించి-

"మా తాతగారు!మా తాతగారికి కూడా గుంటూర్లో ఇంతకంటే పెద్ద స్కూలుంది తెలుసా..!" అని గొప్పగా చెప్పడం విని నవ్వుకుంటూ వాళ్ల మ్యాథ్స్, ఇంగ్లీష్ బుక్స్ తీసి చూశాను. మావాడు చెప్పినట్లే నలుగురి నోట్సుల్లోనూ ఒకేవిధంగా తప్పులున్నాయి.

"తాతగారూ! అరుగో వస్తున్నారే వైట్‌షర్ట్ ఆయన..ఆయనే మా రామకృష్ణ సార్..." నానీ నా చెయ్యి పట్టిలాగి మరీ వాళ్లసార్‌ని చూపించాడు.

ఎక్కడో చూసినట్లుందే అని ఆలోచిస్తుండగానే..."నమస్తే సార్! బావున్నారా... అవును..మీరేమిటి ఇక్కడ?" ఆశ్చర్యంగా అడిగాడు.

"వీడు నా మనవడు. ఈ కాన్వెంట్‌లోనే చదువు

తున్నాడు''

"మీ మనవడా... అందుకే అంత షార్ప్. ఎంత బ్రిలియంట్ స్టూడెంటని. స్టాఫ్ అందరికీ వీడంటే ఎంత అభిమానమో...'' అన్నాడు నవ్వుతూ.

"మీరు...?'' అప్పటికి గుర్తురాక అయోమయంగా అడిగాను.

"అదేంటిసార్. అప్పుడే మర్చిపోయారా. సుందరరామయ్యగారి అబ్బాయిని. రామకృష్ణని. మీదగ్గరేగా నేను ఇంటర్‌వరకూ చదివింది. ఎప్పుడూ 'ఒరే మొద్దూ' అంటూ ముద్దుగా పిలిచేవారు''

"నువ్వా కృష్ణా! బావున్నావా. ఐదారేళ్లయింది కదా నిన్ను చూసి. పైగా అప్పటికంటే కొంచెం ఒళ్ళు చేసి రంగుతేలావు. చూడగానే బాగా తెలిసినవాడివని అనిపించింది కానీ సడెన్‌గా గుర్తుపట్టలేకపోయాను. నాన్నగారు బావున్నారా..?''

"ఆఁ.. అందరం బాగానే ఉన్నాం సార్. ఏదో మీ దయ వలన ఇంటర్ పాసవ్వగానే డిగ్రీలో చేరాను. డిగ్రీ పూర్తిచేశాక ఓ సంవత్సరం ఏ ఉద్యోగం లేక ఖాళీగా ఉన్నాను. ఇది మనకి తెలిసినవాళ్ళ కాన్వెంటే. నాన్నగారడిగితే ఇక్కడ జాబ్ ఇచ్చారు. రెండేళ్ళనుండి ఇక్కడే చేస్తున్నాను. బాబు రోజూ బస్‌లో వచ్చేవాడుగా. ఈరోజేంటి మీరు తీసుకొచ్చారు. బస్ మిస్సయిందా?''

"అహఁ.. అదేంలేదు. ఇటువైపు నాక్కాస్త పనుంది. ఎటూ వస్తున్నాను కదా అని నేనే వీడ్ని డ్రాప్ చేస్తానని తీసుకొచ్చాను'' అంటుండగానే స్కూల్ బెల్ మోగింది. మావాడు నావైపు అయోమయంగా చూడడం చూసి తప్పుచేసిన వాడిలా తలొంచుకుని "వస్తాను కృష్ణా!'' అంటూ బయటకి నడిచాను.


★ ★ ★

ముప్పై సంవత్సరాల క్రితం డిగ్రీ పూర్తికాగానే రెండేళ్ళు ఉద్యోగం కోసం తిరిగి తిరిగి విసుగొచ్చి ఉన్న ఇంట్లోనే చిన్నపిల్లలకి స్కూల్ పెట్టాను. అది పెట్టిన వేళావిశేషమేమిటోగానీ మూడు నాలుగేళ్లల్లో పక్కనున్న బిల్డింగ్ అద్దెకు తీసుకుని ఐదో తరగతి వరకూ పెట్టాను. పదేళ్ళు తిరిగేసరికి ఆ బిల్లింగ్ కొనడమే కాక ఎల్‌కెజి నుండి ఇంటర్‌వరకూ రెసిడెన్షియల్ జూనియర్ కాలేజీగా డెవలప్ చేశాను.

సెవెన్త్, టెన్త్, ఇంటర్ విద్యార్థులకు మంచి టాలెంట్ ఉన్న టీచర్లని తీసుకొచ్చి శ్రద్ధగా చెప్పించేవాణ్ణి. చదవడం ఎలా ఉన్నా ఆ మూడుక్లాసులు గట్టెక్కితే చాలు అన్న ఫీలింగ్ అప్పటినుంచి ఇప్పటివరకూ తల్లిదండ్రులలోను, పిల్లల్లోను కూడా ఉంది. అందుకే అంతగా చదవని, చదివినా బుర్రకెక్కని పిల్లల తల్లిదండ్రులు కొందరు "ఎలాగోలా ఈ ఏడు గట్టెక్కేలా చూడండి. ఎంత ఖర్చయినా ఫర్లేదు'' అంటూ వెంటపడతారు. వాళ్లకి కావలసిందల్లా పిల్లలు ఏం నేర్చుకున్నారు, ఎంతవరకూ నేర్చుకున్నారు అన్నది కాదు ముఖ్యం. ఎలాగైనా పాసవ్వాలి. అలాంటివాళ్ళ దగ్గర్నుండి వాళ్ళ స్తోమతును బట్టి వేలకి వేలు వసూలు చేసి పరీక్షలు కాగానే హైదరాబాద్ వచ్చి బోర్డుల చుట్టూ తిరిగి వాళ్లకి కొంత సమర్పించుకుని కొంత నేను వెనకేసుకుని ఎలాగోలా వాళ్ళని పాస్ మార్కులతో గట్టెక్కించేవాణ్ణి. నా స్కూల్లో ఎక్కువమంది పాసవుతున్నారని మంచిపేరు రావడంతో పాటు ఎక్కడెక్కడివూళ్ళనుండి కూడా స్టూడెంట్స్ వచ్చి చేరడం మొదలుపెట్టారు. అలా మార్కులేయించి పాస్ చేయించిన వాళ్లలో ఒకడే ఈ రామకృష్ణ. అసలు చదవడు. చదివినా బుర్రకెక్కేది కాదు. మాథ్స్, ఇంగ్లీషే కాదు అన్ని సబ్జెక్టులలోను పూరే. స్పెషల్ కోచింగ్ ఇచ్చినా అంతంత మాత్రమే. పొట్టపొడిస్తే అక్షరం ముక్క రాని అలాంటివాడు ఇప్పుడు స్కూలు మాస్టరా? ఆ పసివాళ్లకి మాస్టర్ చెప్పిందే వేదంకాని దాన్లో తప్పొప్పులు ఏం తెలుస్తాయి? ఎంతమంది తల్లిదండ్రులు చదువుకున్న వాళ్ళై ఉంటారు. ఒకవేళ చదువుకున్నా పిల్లల్ని కూర్చోబెట్టి వాళ్ళు రాసుకున్నవి తప్పో, ఒప్పో చూసే తీరిక ఎంతమందికి ఉంటుంది. ఏదో నావలన వాళ్లు బాగుపడుతున్నారు, వాళ్ళవలన నాకు పేరు, హోదా, డబ్బుకి డబ్బు వస్తున్నాయనుకున్నానే గానీ ఇలాంటి పరిణామాలు ఎదురవుతాయని ఊహించలేదు. పవిత్రమైన, బాధ్యతాయుతమైన ఉపాధ్యాయవృత్తిలో ఉండి ఎంత తప్పుగా ప్రవర్తించానో ఇప్పుడర్థమైంది. డబ్బుతో చదువులు కొనుక్కుంటున్న ఇలాంటి వాళ్ళ వలన ఎంతమంది చిన్నారులు ఎన్ని రకాలుగా ఇబ్బందులకి గురవుతున్నారో అనుభవపూర్వకంగా తెలిసింది. ఇక జన్మలో ఇలాంటి తప్పుడు పనులు చేయను. మనసులోనే గట్టిగా నిర్ణయించుకున్నాను.

సాయంత్రం స్కూల్‌నుండి వచ్చి "తాతయ్యా! ఇంట్లో ఉన్నంతసేపూ అలా పోట్లాడి తీరా స్కూలుకొచ్చి మా సార్‌ని చూడగానే ఏమీ అనకుండా అలా మౌనంగా ఉన్నావేం? మా సార్ కూడా మీ స్కూల్లోనే చదివారటగా. మీ స్కూల్లో కూడా ఇలానే తప్పులు చెబుతారా...'' అని నాని అడిగితే ఏమని సమాధానం చెప్పాలా... అని ఆలోచనలో పడ్డాను.

★



## ప్రయత్నం

'మన జయాపజయాలు మన ప్రయత్నం మీద, మన ఆలోచనా సరళి మీద ఆధారపడి ఉంటాయి. దేనికైనా మనసే ప్రధానం' అని తర్కం చెబుతోంది మాధురీదీక్షిత్. సినిమాల్లో అవకాశాలు రావలన్నా, వచ్చిన అవకాశాల్ని సద్వినియోగం చేసుకోవాలన్నా మన ఆలోచనే కారణం అంటోందామె. 'మన మనసుని సంతృప్తి పరిస్తే ఆనందం ఎల్లలు దాటుతుంది' అని చెప్పే మాధురీ తన ఆనందానికి ఇవే కారణం అని వక్కాణిస్తోంది. ఆమె మాటల్లో అంతరార్థం గ్రహిస్తే మంచిది.

